ధన మాన ప్రాణరక్షణలకోసం అబద్ధ మాడ వచ్చునన్నారు పెద్దలు.

అంటే—

వంద రూపాయలు వచ్చేటట్టుంటే—

ఆదాయపు పన్నివ్వకుండా ప్రభుత్వాన్ని మోస గించటం సాధ్యమైతే—

కోర్టుకెక్కితే పరువు పోతుందని రూఢిగా తెలుస్తే—

ఒక్క అబద్ధం ఆడవచ్చు.

పెళ్లి విషయంలో సంగతి వేరు. వెయ్యి అబద్ధాలాడైనా పెళ్లి చేయొచ్చు.

అది న్యాయసమ్మతమైంది.

ఈ నాలుగు సందర్భాల్లో తప్పించి మరెప్పుడూ అబద్ధమాడకూడదు. సత్యమే జయం.

.... రవణ మళ్లీ ఆలోచనలో పడ్డాడు.

ఇంతకూ తనెందుకు అబద్ధం చెప్పాడు ? డబ్బు—పరువు—ప్రాణం వీటికోసం కాదు. తన మార్గం సరైంది కాదని ఎవరనుకున్నా బాధ లేదు. తన డబ్బుకు విలువుంది. అబద్ధం చెప్పటం సులువే కాని, దాన్ని నిజమని రుజువు చేయటం కష్టమట. తలకుమించిన పని.

నడివీధిలో వో రత్నాన్ని విసిరి ఎవరూ ఎత్తుకు పోకుండా అహర్నిశాలు, నిద్రాహారాలు మానుకుని కాపలా కాయటం లాంటిది.

పూరీ ప్యాసింజరు దూరాన్ని మింగివేస్తూ ముందుకు సాగిపోతోంది. కొన్ని వందల విచిత్ర మనస్తత్వాలు కలిగిన ఈ మనుష్య లందర్నీ పొట్టలో ఇముడ్చుకుని సాఫీగా, ప్రశాంతంగా

మాని మూట ముళ్లె సర్దుకోమంటాడు. ఈ అడ్డంకులు అమ్మ కర్థంకావు. వివరంగా రాస్తే మనసు కష్టపెట్టుకుని 'అందుకే వో చిన్న యిల్లు చూడమంటున్నా. అందరం కలిసి ఉందాం. ఇలా చీటికి మాటికి నువ్వు వచ్చిపో నక్కరలేదు.' అని జవాబిస్తుంది.

చిన్న ఇల్లు చూడాలట !

రవణకు నవ్వొచ్చింది మళ్లీ. తన పరిసరాన్ని మర్చి నవ్వేశాడు కూడా.

'తిన తిండిలేదు కాని మీసాలకు సంపెంగనూనె' అన్నారెవరో గట్టిగా.

ఆ కార్డులో మరికొన్ని పంక్తులా మిగిలి పోయాయి.

'అన్నయ్య ఎప్పుడు వస్తాడని పిల్ల లడుగు



# సత్యాసత్యాల మధ్య

ఆర్. యం. చిదంబరం

రవణ తనలో తాను నవ్వుకున్నాడు. అతని కీ వ్యాఖ్యానాలన్నీ చిత్రంగా కనిపించినా, వాటిలో ఎక్కడా వెలితి కనిపించలేదు. దేని కదే పెట్టని కోటలా ఉంది.

వంద రూపాయలు లాభం వచ్చినంతమాత్రాన అబద్ధ మాడకూడదు. అది పూచికపుల్లతో సమానము. ఒక్క లక్ష రూపాయలు వస్తే నిజాన్ని దాచవచ్చు. ధర్మవిరుద్ధంగా నడచినందుకు తగిన ఫలితం లభించవద్దూ ?' అంటాడు కోటీశ్వరుడు.

డబ్బు విలువ మనిషినిబట్టి మారుతుంది. దాని విలువ పదులమీద వందలమీద కాదు నిలిచేది. స్థితిగతులమీద—ఎంతచెట్టు కంత గాలి.

నడవలేక విసుక్కుంటోంది. మధ్య మధ్య ఎర్ర సిగ్నలు ఎదురై సహనాన్ని పరిశీలిస్తోంది. నల్ల పొగలో దాని పొగరణచటానికి ప్రయత్నించినా ప్రయోజనంలేదు. రవణ తన పెట్టె భద్రంగా ఉన్నది, లేనిది వోమారు చూసుకుని తృప్తి పడ్డాక జేబులో ఉన్న కార్డుముక్క బయటికి తీసి చదువుకున్నాడు.

'అమ్మ దీవెనలతో రాసేది. నిన్ను చూసి ఆరు నెలలు కావస్తోంది. వెంటనే వో వారం సెలవు తీసుకొనిరా. గోపి, రామం, సీత నీకోసం ఎదురు చూస్తున్నారు.'

అమ్మ అలా మధ్య మధ్య రాసేస్తుంది. కాని ఎలా? ఏడాదికి మూడుసార్లు సెల వడిగితే, యజ

తున్నారు. రమ్మని రాయమని నన్ను పీక్కుతింటు న్నారు. నువ్వు పంపిన ఇరవై రూపాయలు అందాయి. రామం చిన్న ప్లాస్టిక్ బెల్టు కావా లంటున్నాడు.'

ఆ ఉత్తరం గోపి రాశాడు.

'చివరి వాక్యం అమ్మకు తెలిసి ఉండదు. ముగ్గురు కలిసి కూర్చుని గూడుపుఠాణి చేసి రాసి ఉంటారు.' అని కార్డు తిరిగి జేబులో పెట్టు కున్నాడు.

సిగ్నలులేక రైలు ఆగిపోయింది. ఏం తోచక రవణ పెట్టె తెరచి చూశాడు. ముందుగా కన పడింది ఎర్రటి ప్లాస్టిక్ బెల్టు. అక్కడక్కడ— దాన్నిండా పరుగెడుతున్న కుందేలు బొమ్మలు.



రామం వీగిరి గంతులేస్తాడు.

'అచ్చం కుందేళ్ళు పరుగెడుతున్నట్టే ఉందన్నయ్యా!' అంటాడు. సీతకు సిల్కు గౌను గోపికి క్రికెట్ బాట్, టెన్నిస్ బంతి.

ప్రయాణికుల్లో ఇద్దరు వాదించుకుంటున్నారు.

'అది కాదయ్యా! ఇంత చిన్న విషయానికి అబద్ధమెందుకాడాలి?' అని మొదటి కంఠం.

"మీరు పరిస్థితిని మీరుగా నిలబడి పరీక్షించి నిర్ణయించకూడదు. ఆ అబ్బాయిగా ఉండి ఆలోచిస్తే అతన్ని ఖండించరు. తలితండ్రులు అతని మీద ఎంతో ఆశ పెట్టుకున్నారు. వారి మనసు బాధపడకూడదని అబద్ధమాడాడు. అందులో తప్పులేదు. మరో వ్యక్తి ఆనందంగా ఉండే పక్షంలో ఏమైనా చేయొచ్చు.'

అది రెండో కంఠం.

రవణ వినలేకపోయాడు. ప్రతి సంఘటన తనకు ఒక విషయాన్నే జ్ఞాపకంచేసి తప్పొప్పులు నిర్ణయించుకోమంటుంది. దృష్టిని దూరంగా నడిచే ఆవులమంద కేసి తిప్పాడు. వాస్తవికతను మర్చిపోదామని ....

...... రైలు ఆగింది.

రవణ పెట్టె తీసుకుని ప్లాటుఫారం దాటి బయటకు వచ్చాడు. కూలీలు చుట్టు ముట్టేశారు. తుమ్మెదల బారినుండి తప్పించుకు పరుగెడుతున్న ఏనుగులా అందర్నీ విదిలించుకుని వచ్చాడు.

'ఇంత పెద్ద దొరవారు! .... రెండణాలివ్వండి. వూరంతా మీలో తిరుగుతాను' అన్నాడు ఆఖరి అస్త్రంగా వో కూలీ.

రవణ అతని మాటలు విననట్టు కదలిపోయినా 'దొరవారు' అన్న సంబోధన మర్చిపోదామనుకున్న ఆవేదనను ఎత్తి చూపింది. తన దగ్గర సిరిసంపదలు పడి మూలుగుతున్నాయని వాడి అభిప్రాయం కాబోలు. బాహ్యరూపం తప్పిస్తే మనిషి విలువ కనుక్కోటానికి ఆధారమేముంది? మల్లెపువ్వులా తెల్లటి సాటిన్ పంట్లాం, లేత నీలి రంగు సిల్కు చొక్కా—తళతళమనే కొత్త బెల్టు, సరికొత్త కాన్పూరు చెప్పులు, చేతికి రిస్టు వాచీ, ఇవన్నీ చూస్తే తనను 'దొరవారు' అనక 'దరిద్రుడు' అంటారా? .... మనసులో ఉన్న మాటను, మనిషిలో నిజ పరిస్థితిని, హృదయంలోకి చొరబడి తెలుసుకునే శక్తి భగవంతుడు ప్రసాదించివుంటే? ...

అమ్మో! .... ప్రపంచం తలక్రిందులౌతుంది.

భార్యకు నిజంగా ప్రేమ లేదని, అంతా నటనని భర్త కనుక్కుంటాడు.

విద్యార్థి పైకి మాత్రం అతి వినయం కనపరుస్తున్నాడు కాని లోలోన నిరసనభావం కలవాడని ఉపాధ్యాయుడు కనుక్కుంటాడు.

ఎదురుగా వస్తున్నా చూడనట్టు నడిచిపోయే ఆప్తమిత్రుల్ని (అప్పులు తీర్చవలసినవార్ని) నిలదీసి అడగొచ్చు.

చివరకు అమ్మ—

(55-వ పేజీ చూడండి)

'నువ్వు నీ ఉద్యోగం గురించి నాతో చెప్పిన దంతా అబద్ధమన్నమాట !' అని ఏడుస్తుంది తన కొడుకు జీవితం చివరి మెట్టుమీద ఉన్నందుక్కాదు ఆమె ఆవేదన—అబద్ధాన్ని నిజమని నమ్మించి నందుకు

రవణ కదలటానికి సిద్ధంగా ఉన్న బస్సు నందుకో గలిగాడు.

* * *

అతను రామాపురంలో దిగేసరికి గోపి, రామం, సీత కనిపించారు వాళ్ల కళ్ళు ఎదురు తెన్నులు చూసి కాయలుకాచిన ట్టున్నాయి ఉత్సాహం, వెలుగు మరోవంక పొంచి చూస్తున్నాయి

'అన్నయ్య !' అంటూ ముగ్గురూ చుట్టేశారు

'మీరు స్కూలుకు వెళ్లలేద్రా ?' అనడిగాడు ఆప్యాయంగా చూస్తూ.

'లేదన్నయ్యా ! . నువ్వు మధ్యాహ్నం వస్తున్నావని రాసిన ఉత్తరం నిన్ననే అందింది బడికి వెళ్ల బుద్ధి వేయలేదు అమ్మ మాత్రం వెళ్ల మని కోప్పడింది ' అన్నాడు గోపి

'అవునన్నయ్యా ! ' నీకు బడి పెద్దా ? అన్నయ్య పెద్దా ? వెధవా! బడికి వెళ్ళు' అని కసిరింది అమ్మ రామం చటుక్కున 'అన్నయ్యే ! ఎందుకంటే, అన్నయ్య డబ్బు పంపకపోతే మన కన్నం ఎలా వస్తుంది ? పుస్తకా లెవరు కొనిస్తారు ?' అన్నాడు! అంది సీత రామం సిగ్గు పడుతూ తల వంచుకున్నాడు

అతన్ని అమాంతం ఎత్తుకుని ముద్దు పెట్టు కోవాలనిపించింది

కాని ఉన్న ఒక్క జత బట్టలు మట్టి పూసు కుంటాయని పూరుకున్నాడు

'అన్నయ్య మాత్రమే కాదు అమ్మ కూడా మన కవసరం—చూశారా ! అమ్మ మనకోసం రాత్రి పగలు కష్టపడుతోంది' అన్నాడు రవణ

'పద అన్నయ్యా ! అమ్మ ఎదురుచూస్తూ ఉంటుంది ఆలస్య మవుతోంది' అని పెట్టె అందుకోబోయాడు దాని బరువు తెలిసిన రవణ అతన్ని వారించాడు

ఉన్నట్టుండి రామం కనపడలేదు

అతనికోసం చుట్టూ చూశాడు

'ఈ పెట్టె తీసుకో—మా యింటికే—'

రామం ఉన్నట్టుండి కూలీతో ప్రత్యక్ష మయ్యాడు

'ఈ చిన్నపెట్టె మనం తీసుకువెళ్లలేమా యేమిటి ? కూలీ ఎందు కవసరంగా !' అనడిగాడు రవణ

'ఆదేమిటి ? మా అన్నయ్య పెద్ద ఉద్యోగస్థుడు నలుగురూ ఏమనుకుంటారు ?

ఒక్క రెండణాలు కూడా ఖర్చుపెట్టని పిసినిగొట్టంటారు మాకు చెడ్డపేరు

రేపు క్లాసులో అందరూ 'మీ అన్నయ్య పెట్టె మోసుకొచ్చాడటగా !' అంటారు మాకు తల వంపు రామం మంచిపని చేశాడు ' అని సమర్థించాడు గోపి

రవణ ఉన్నట్టుండి మౌనంతో దిగిపోయాడు.

రామం, సీత చెరో చేయి పుచ్చుకుని నడుస్తున్నారు గోపి 'ఖజానా' ను జాగ్రత్తగా కాపలా

# సత్యాసత్యాలమధ్య

(9-వ పేజీ తరువాయి)

కాస్తూ కూలివాడితో సమానంగా అడుగులు వేస్తున్నాడు

దారిలో ఒకరిద్దరు పరిచయస్థులు కనిపించి అతన్ని పలుకరించారు ఇంటికొచ్చేసరికి అమ్మ అరుగుమీద కనిపించింది

'ఏరా రవణా ! ఈ మైలు దూరం ఎండలో నడిచివచ్చావా ? బండి చేసుకు రాలేకపోయావా ? ఆ చిన్నపిల్లల్ని కూడా నడిపించుకు వచ్చావు' అంది అమ్మ

గోపి ఏదో పెద్ద రహస్యం కనుక్కున్నవాడిలా నవ్వి 'బాగా చెప్పావమ్మా ! బండిమాట దేవుడి కెరుకగాని, అన్నయ్య కూలీ అవసరంలేకుండా తనే పెట్టె మోసుకువస్తా నన్నాడు మేం పంతంమీద వద్దని ఒప్పించాం' అన్నాడు

అమ్మ పెట్టె లోనికి తీసుకుపోయింది

అన్నాలు పూర్తయ్యేసరికి ఒంటిగంట దాటింది

ఉపాధ్యాయుడు:--ఒరే శ్యామూ, అడుసు త్రొక్కనేల, కాలు కడుగనేల, ఇలాంటి దింకొకటి చెప్పరా?

శ్యాము:-స్నానము చేయుట కోసం గుడ్డలు విప్పనేల, మళ్లీ తొడగనేల.

యం హంపాపతి (గుంతకల్లు)

ముగ్గురికీ మంచి మాటలు చెప్పి, చదువు అవస రాన్ని వివరించి బడికి పంపాడు రవణ

'కాలువగట్టుకు షికారు తీసికెడతావా మరి ?' అనడిగింది ఆఖరుమెట్టు దిగుతూ సీత

'అదే ప్రశ్న మేమూ అడగా లనుకున్నాం' అన్నాయి రామం కళ్ళ

'తప్పకుండా' అని చేయి వూపాడు వీడ్కోలిస్తూ

ముగ్గురూ కదిలిపోతుంటే చూస్తూ నిల బడ్డాడు అన్నయ్య గురించి గొప్పగా మాట్లాడు కుంటూ, పట్నంలో అతని వైభవాన్ని విలాస జీవితాన్ని పరిపరివిధాల వూహలో ఏర్పడిన రూపాలతో వర్ణించుకుంటూ, ఆ ముగ్గురూ కనుచూపు మేర దూరం దాటిపోయారు అతని కళ్లు చెమర్చాయి అంతరాంతరాల్లో ఎక్కడో అణచి ఉంచాలని ప్రయత్నిస్తున్న ఆవేదన సహనపుటెల్లల్ని చీల్చుకుంటూ అట్టహాసం చేస్తూ పైకి వచ్చింది

'భగవాన్ ! వీరి భవిష్యత్తు ?' అని ప్రశ్నించుకున్నాడు.

అక్కడ నిలబడలేక మేడమీదకు వెళ్లబోతూ కిటికీలోంచి వంటగదిలో ఉన్న అమ్మను చూశాడు. కష్టాల పరంపర వార్ధక్యాన్ని ముందుకు లాక్కొచ్చింది రవణ లెక్క వేశాడు తనకు పాతికేళ్లొస్తున్నాయి అంటే, అమ్మకు నలభై అయిదు సంవత్సరాలు తల నెరసింది కళ్లల్లో దిగులుజారింది ముఖంమీద విధి రాసిన పురాణంలా గీతలు పడ్డాయి ఆమెలో సహజమైన చిరునవ్వు లేదు మనస్సులో ఎవర్నీ నమ్మకూడదన్న భావం, భయం 'ఈరోజు గడచింది—రేపు గడవదేమో !' అని బెంగ

పంచదార పాకం తయారవుతోంది

తనకోసం అమ్మ మిఠాయి వండుతోంది భగభగమనే మంట ముందు కూర్చుని అప్పడాల వత్తుతోంది 'టక్కు—టక్కు' మన్న చప్పుడు అతనిలో భయాన్ని, జీవితంపై వెగటును కలిగించాయి గుబగబ మేడమీదకు పోయాడు నాన్న సంపాదించగా మిగిలిన ఆస్తి ఆ ఒక్క ఇల్లు మాత్రం అది ఎప్పుడు నేలను కావలించు కుంటుందో తెలియదు తుప్పు పట్టిన కిటికీ వూచలు, బీటలుపడ్డ గోడలు, కిందకు వంగుతున్న దూలాలు, పగిలిన మెట్లు తన జీవితం కూడా వోనాడు కూలిపోతుంది కిటికీ వూచలకు, వాసాలకు రంగులువేసి, గోడలకున్న బీటలు కనపడకుండా సున్నం కొట్టిస్తే మాత్రం కలకాలం కలకలలాడుతుందా ? అలాగే అబద్ధం చెప్పి అమ్మను, తోబుట్టువుల్ని మోసగిస్తే మాత్రం నిజం దాగుతుందా ?

కిటికీ దగ్గరగా కూర్చుని ఆలోచించాడు

నాన్న పోయి ఆరు సంవత్సరాలు కావస్తోంది. చదువుకుని అభివృద్ధిలోనికి రమ్మని సద్బోధలు చేశారు వినకపోతే విసుక్కున్నారు కోపంతో కొట్టారు కాళ్లతో చావ తన్నారు ఫలితంలేదు. 'అభివృద్ధి' వుందని అతను నమ్మలేదు నాన్న ఉన్నంతవరకు బండి పట్టాలమీద నడచింది ఒక నాటి ఉదయం గుండె ఆగిపోవటంతో గుప్పిట్లో ఏమున్నది బయటపడింది మిగిలిన ఆస్తి యిల్లు—అమ్మితే వచ్చే డబ్బుతో ఏడాది కూడా గడవదు. అమ్మ అమ్మకూడదంది అప్పటిక్కూడా బాధ్యత అర్థంకాలేదు సీత ఏడాది పిల్ల—రామానికి రెండేళ్లు—గోపి ఎనిమిదేళ్లవాడు అందర్నీ అమ్మ ఎలా పోషిస్తుంది ? .. అక్కడక్కడ చిన్నచిన్న పనులు చేసేది

అప్పడాలు అమ్మింది ఇడ్లీలు చేసింది. ఉదయం నాలుగు గంటలనుండి రాత్రి పదకొండు దాకా పనిచేస్తూనే ఉండేది

రవణకు అర్థమైంది

కాని అవకాశం జారిపోయాక వివేకం కలిగింది అది అవివేకంతో సమానం చదువుకోనందుకు విలపించాడు 'లోకంలో బతకలేమా ?' అని మొండి ధైర్యంతో పట్నం చేరుకున్నాడు

చదువుకున్నవాడికే స్థానం లేనప్పుడు రవణకు దారేది ? తిరిగి తిరిగి హొటళ్ల సప్లైయరుగా చేరాడు ఆరు నెలలుపోయాక అమ్మకు ఉత్తరం రాశాడు.

'నీతో చెప్పకుండా పారిపోయి వచ్చినందుకు

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.

మరచుటకు వీలుగాని
మనోజ్ఞమైన ...



Nutrine

నూట్రైన్
మిఠాయిలు





మనోజ్ఞమైన
టిన్నులు

అత్యంత శ్రేష్టమైన
టాఫీలు, మిఠాయిలతో
నిండుగా నింపబడినవి

నూట్రిన్ కన్ ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

## సత్యాసత్యాలమధ్య

ఎంతో బాధపడుతున్నా సిగ్గుపడుతున్నా నువ్వు పడే కష్టాలను చూసి సహించలేక మార్గాన్వేషణ చేశాను చివరికి మంచి ఉద్యోగం దొరికింది. ఇక్కడ ఏో పెద్ద కంపెనీలో గుమాస్తాగా ఉంటున్నా జీతం నూటయాభై రూపాయలు రెండేళ్ళు పోయాక ఎక్కువ చేస్తారు అంతా నీ ఆశీర్వాదం తమ్ముళ్ళకు, చెల్లాయికి నా దీవెనలు. ఇవేళ యాభై రూపాయలు పంపుతున్నా ఈ కింది చిరునామాకు నాకు ఉత్తరాలు రాయి'

ఆ ఉత్తరం పోస్టు చేస్తుంటే చేతులు వణి కాయి

అంతరాత్మ 'మనసార ఆలోచించుకో' పర్యవసానం ఎలా ఉంటుందో !' అని ఘోషించింది కాని నిరాశ నిస్పృహలతో కృంగిపోతున్న అమ్మతో, తను నెలకు ముప్పైఫు రూపాయల జీతంలో హోటల్లో ఉన్నానని ఎలా చెప్పటం ? దుఃఖాన్ని మనసులో దాచుకుని నాన్నకు మల్లే కన్ను మూస్తుంది. అందుకే ధైర్యంగా అబద్ధం రాసేశాడు అమ్మ వెంటనే రమ్మని జవాబు రాసింది మంచి దుస్తులతో 'టిప్—టాప్' గా దిగిన కొడుకును చూసి ఆమె మురిసిపోయింది నలుగురితో తన కొడుకు 'పట్నంలో పెద్ద ఉద్యోగస్తుడ' ని చెప్పుకుని మురిసిపోయింది

తల్లి కళ్లల్లో ఆనందబాష్పాలను చూసి అతను కూడా తన నిజస్థితిని మర్చిపోయాడు

ఆ ఆనందం శాశ్వతంగా నెలకొనాలంటే అబద్ధాలమీద అబద్ధాలు చెప్పాలి గొప్పగా నటించి అందర్నీ—ముఖ్యంగా కన్నతల్లిని—మోసగించాలి

'కాని ఎంతకాలం ఇలా ?' అని ప్రశ్నించుకున్నాడు

'ఎంతకాలంరా ఇలా ?' అంటూ అమ్మ మేడ మీదకు వచ్చింది అతనిముందు పళ్ళెంలో మిఠాయుండలుంచింది

'ఎందుకమ్మా ఇవన్నీ ? అసలే నీ ఆరోగ్యం బాగుండటంలేదు' అన్నాడు ఆమెకు తెలియక కన్నీటిని తుడుచుకుంటూ

'నీలాంటి కొడుకును కన్నందుకు మిఠాయుండలు చాలవురా'

మవునంగా వింటూ కూర్చున్నాడు

'ఎంతకాలంరా ఇలా ? పట్నంలో చిన్న ఇల్లు చూస్తే బాగుంటుంది అందరం ఒక్కచోటే కలిసి ఉండవచ్చు నువ్వు ఒంటరిగా హోటలు మెతుకులు తింటూ అక్కడ—నీ గురించి ఆలోచిస్తూ మేం ఇక్కడ—ఎందుకా అవస్థ చెప్పు ? ఈ ఇల్లు కూడా పాతది అమ్మితే అయిదు వందలు వస్తాయి వర్షాకాలందాకా పూరుకుంటే కూలి పోతుంది కూడా'

రవణ మాట్లాడలేదు.

పట్నంలో ఇంటఅద్దె ఇరవై రూపాయలకు తక్కువ ఉండదు తన ముప్పైఫు రూపాయల రాబడితో ఎన్నెన్ని గారడీలు చేయగలడు ? మూడు పదులు ఒకటో తారీఖుకి మణియార్డరు చేసి ఇంతకాలం తృప్తిపడ్డాడు

'అంతేకాదు కలిసిఉంటే కలుదు సుఖమన్నారు పొదుపు కూడా నువ్వే ఆలోచించి చూడు నీ నూట యాభై రూపాయలలో మాకు ముప్పై పంపుతున్నావు తతిమ్మా నూట యిరవై ఖర్చవుతున్నాయి నేను వంద రూపాయల్లో అంతా సర్దేస్తాను. నువ్వు ఆఫీసునుండి రాగానే కమ్మటి భోజనం తయారుగా ఉంటుంది అలసిపోయి ఇంటికి రాగానే హొటలుకు పరుగెత్తటం—అడ్డమైన కూడు తినటం—ఎందుకుచెప్పు ఇదంతా ?'

'అలాగేనమ్మా ! . చూద్దాం !' అన్నాడు

అమ్మ అంతటితో ఆ ప్రసక్తి చాలించింది

నాలుగ్గంటలకు పిల్లలు స్కూలునుండి తిరిగి వచ్చారు రవణ ముగ్గురికీ స్వయంగా దుస్తులు తొడిగాడు రామానికి ఎర్ర బెల్టు కట్టాడు అందుకు గోపి, సీత మూతులు ముడుచుకోలేదు క్రితంసారి గోపి కొత్త మేజోళ్ళు తెప్పించుకున్నాడు ఆ క్రితం సారి సీత ఆరు రంగుల్లో రిబ్బన్లు తెప్పించుకుంది కనక ఈ సారి రామం వంతు అందుకే ఎవరూ అసంతృప్తి వెల్లడించలేదు

అమ్మ తలుపు తాళం వేసుకుని అప్పడాల లమ్మకానికి బయలుదేరింది రవణ కాలవగట్టుకు షికారు బయలుదేరాడు ఆవూరు వచ్చినప్పుడల్లా కాలవ గట్టుకు వెళ్లటం అతని కలవాటు అక్కడ నీటికి దూరంగా పెద్ద బండరాయుంది అదే రవణ సింహాసనం గోపి, రామం, సీత చుట్టూ కూర్చుంటారు అతను చిత్రమైన కథలు చెప్తాడు. వింటూ పరవశులౌతారు అందులో అవ్యక్తానందం ఉంది

అలా నడుస్తుంటే ఎదురైన వ్యక్తి రవణను చూసి చిన్నగా నవ్వాడు

'నమస్కారమండి గిరిగారూ !' అన్నాడు రవణ

'ఏమోయ్ ! కులాసా ? సెలవు ఎన్నాళ్ళ ? మీ హొటలు యజమాని సెలవిచ్చాడటయ్యా ? వట్టి జగడాలకోరు తలతిక్కమనిషి ఎంత కష్టపడి పనిచేసినా తృప్తి ఉండదు' అన్నాడు గిరి

అతను ఎం ఎ ప్యాసై కాలేజీలో లెక్చరరుగా ఉన్నాడు రవణను పట్నంలో తరుచు కలుసుకుని యోగక్షేమాలు విచారిస్తుంటాడు

రవణ నవ్వుతూ 'ఆయన మంచివాడండి—ఏమనిషికైనా ఒక్కొక్కప్పుడు ఉద్రేకాలు అదుపు దాటి ప్రవహిస్తాయి' అని ముందుకు సాగిపోయాడు

ఇంతసేపూ హుషారుగా అడుగులు వేస్తున్న గోపి ఆలోచిస్తూ బరువుగా నడక సాగించాడు

'అన్నయ్యా ! హోటలు యజమాని నీకు సెలవివ్వట మేమిటి ? ఆఫీసు మేనేజరుకదా ఇవ్వాల్సింది ?' అనడిగాడు

రవణ గతుక్కుమన్నాడు

క్షణక్షణానికి ఎదురొక్కనే ప్రశ్న—

'ఇదిగో పగిలిపోతా' నని బెదిరించే నీటి బుడగలా గిరి ఆ సమయంలో ఎందు కెదురుపడాలి ? అసందర్భంగా ఆ ప్రశ్న ఎందుకు వేయాలి? మరో అబద్ధం చెప్పి గోపిని నమ్మించాలి

'అదా ! గిరి తమాషా మనిషిలే ! ఆరు రోజులు భోంచేయకపోతే ఆరు రూపాయలు దండుగ అందుకే హొటలు యజమాని వూరికి వెళ్ళొద్దని బతిమాలుకుంటాడు' అని నమ్మించేట్టు నవ్వాడు

గోపి ఏదో అర్థమైనట్టు తల నిలువునా ఆడించాడు

కాలవగట్టు చేరుకున్నారు. నీరు ప్రశాంతంగా ప్రవహిస్తోంది గట్లమీదున్న పిచ్చి పూలమొక్కలు గాలి పాడుతూన్న సంగీతం విని ఆనందంలో తల లూగిస్తున్నాయి ఆవులమంద ప్రకృతిని విడవలేక విడవలేక విడిచి కారగారానికి కదలిపోతోంది

రవణ బండరాతిమీద కూర్చున్నాడు అతని మనసు అలలతో ఎగిరిపడే సముద్రంలా ఉంది ఏనాడూ లేని అశాంతి ఆవరించింది

'ఊ ! అన్నయ్యా ! కథ చెప్పు !' అంది సీత

'ఇవేళ్టికి కథ వద్దు ఇలా సరదాగా కూర్చుందాం—' అన్నాడు రవణ

అతనిలో కల్పనాశక్తి నశించింది

'అన్నయ్యా ! .. ఆ గిరికి జీత మెక్కువా ? నీకా ? మీ యిద్దరిలో ఎవరు గొప్పవారు ? అతనికి

---

ఇద్దరు మనుష్యులు ఒక అడుగు దూరంలో కూర్చొని మాట్లాడుతున్నారు.

ఒకడు (హఠాత్తుగా) రెండవ వానినుద్దేశించి: "గాడిద" అన్నాడు హేళనగా.

రెండవవాడు:- ఒక అడుగు దూరంలో అన్నాడు.

వై ఆర్. సురేశ్ కుమార్ (మదరాసు)

---

మల్లే నువ్వు రంగురంగుల బట్ట లెందుకు తొడక్కోవు ?' అనడిగాడు గోపి

'అన్నయ్యే గొప్పవాడు అమ్మ చెప్పింది గిరి ఉత్త మేష్టరుట మన బళ్లో మేష్టరులా గన్న మాట అన్నయ్య అలా కాదు ఎంచక్కా ఆఫీసుకు వెడతాడు ఆఫీసే బాగుంటుంది' అన్నాడు రామం

అతను వాళ్ల మాటలేవీ చెవిని వేసుకోటం లేదు తల్చుకుంటే నవ్వొచ్చింది పట్నంలో చిన్న ఇల్లు !. చుట్టూ ప్రహరీగోడ పూలమొక్కల వరుసలు బర్మా టేకుతో తయారైన టేబిలు తను చక్కటి దుస్తులు వేసుకుని ఆఫీసుకు వెళ్లటం, రావటం, అమ్మ వూహలో మెదిలే నిజాలివి కావచ్చు కాని నిజాన్ని ఆమె సహించగలదా ? ఉదయం ఆరు గంటలనుండి సాయంత్రం ఏడు దాకా, నిర్విరామంగా 'దోసె, ఇడ్లీ, పకోడీ' అంటూ మంత్రం జపిస్తూ వచ్చే పోయేవార్ని సహనంతో సత్కరించి, ఎనిమిదింటికి సహించని సాంబారు కూడు తిని చీకటి గది చేరుకోవాలి ఆ గది పొడవు పన్నెండు అడుగులు వెడల్పు ఆరు అడుగులు ఒకే వృత్తికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆ గదిలో—తొమ్మిదింటికి మేను వాలిస్తే తెల్లవారేదాకా కన్ను తెరవటంలేదు. వళ్ళంతా నొప్పులు. జీవితం మీద విస్పృహ, అందమైన వస్తువులు ఎదురుపడితే అసహ్యత, ప్రపంచంమీద అర్థంలేని ప్రతీకారవాంఛ

అమ్మ నమ్ముతున్న జీవితానికి, వాస్తవికతకు ఎంత వ్యత్యాసం ?

'అన్నయ్యా ! ఏడు కావస్తోంది చీకటి పడి దీపాలు కూడా వెలిగాయి నువ్వు కథ చెప్పక రాతి బొమ్మలా కూర్చున్నావు ఇంటికి పోదాం పద—' అన్నాడు రామం

రవణ మవునంగా బయలుదేరాడు.

అన్నయ్యలో హఠాత్తుగా కలిగిన మార్పుని గమనించి కారణాలు తెలుసుకోలేక వూరుకున్నది ఒక గోపి మాత్రం

ఇల్లు ఫర్లాంగు దూరంలో ఉంది

'గోపి ! ... మీరు ముందుకు నడవండి నేనిప్పుడే అరగంటలో గిరిని కలుసుకుని వస్తాను' అంటూ రవణ సందు మలుపు తిరిగి అదృశ్యమయ్యాడు

'అన్నయ్య చిత్రంగా ఉన్నాడు కదూ ?' అనడిగాడు గోపి తతిమా ఇద్దరూ అవునన్నట్టు తల లూపారు

రవణ, గిరి ఇల్లు చేరుకునేసరికి అతను ముందు గదిలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు రవణను చూడగానే చిరునవ్వుతో ఆహ్వానించాడు

'ఏవిటి విశేషాలు రవణా !' అన్నాడు గిరి

'ఈ గిరి కంటె తను గొప్పవాడని అమ్మ అనుకుంటోంది'

ఎవరో రవణ చెవిలో ఈ రహస్యాన్ని జ్ఞాపకం చేశారు

రవణ చెప్పదలుచుకున్నది చెప్పలేక కొంత తటపటాయించాడు

'చెప్పవోయ్ మహానుభావా ! ... ధైర్యంగా ...' అన్నాడు గిరి

'నేను హొటల్లో సర్వరుగా పనిచేస్తున్న మాట నిజం కాని మీరు ఈ విషయం ఎవరికీ చెప్పకూడదు ఇందాకా మా తమ్ముడు ముందు కుండ బద్దలు కొట్టారు నేను ఎంతగానో బాధ పడ్డాను మీరు మరోలా అనుకోకూడదు' గిరి ఆశ్చర్యంగా చూశాడు

'అదేవిటోయ్ రవణా ! దొంగతనం చేయనంత కాలం ఏపనైనా మంచిదే సర్వరుగా ఉండటం తలవంపు కాదు అందులో తప్పేమీ లేదు'

'అదికాదండి ఒకర్ని వంచించనంతకాలం, మీరన్నట్టు, ఏపని చేసినా తప్పులేదు కాని మా అమ్మ నా స్థితిగతులు తెలిస్తే ఎంత బాధ పడుతుందో చూడండి పుట్టినప్పట్నుంచి నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఆమె మనసు సున్నితమైంది తమ్ముళ్లూ, చెల్లాయి పసి వయసులో ఉన్నారు ఆమె పునాదిగా నిలబడకపోతే మా కుటుంబం నిలవదు అందుకని అమ్మ మనసు చల్లగా ఉండటమే నా లక్ష్యం. అందుకే నేను




SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET MADRAS 21 GRAMS ORCAS (ESTD 1946) PHONE 55357
(ADVT PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)

డిస్ట్రిబ్యూటర్లు మెసర్సు దేవి ఏజన్సీస్, మద్రాసు-21.




నెలవారి మకాములు

| స్థలము | తేదీ | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9నుండి 12 | అజంత హోటల్, ట్రంక్ రోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9 నుండి12 | తాజ్ మహల్ హోటల్, సరోజినీ దేవి రోడి, |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9 నుండి 12 | న్యూ తాజ్ మహల్ హోటల్. రెసిడెన్సీ రోడ్. |
| తెనాలి | 12 | ఉ॥ 9 నుండి 11 | కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| చీరాల | 18 | సా॥ 3 నుండి 5 | రాజ్ మహల్ లాడ్జి, రైల్వే స్టేషన్ దగ్గర. |
| గుంటూరు | 14 | ఉ॥ 9 నుండి 12 | ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9నుండి 12 | ఆనంద ఫార్మసీ, మెయిన్ రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9నుండి 12 | ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీస్ పేట. |
| కాకినాడ | 20 | ఉ॥ 9నుండి 11 | వి. ఎల్. మూర్తి & సన్ మార్కెట్ రోడ్. |
| మదనపల్లి | 28 | ఉ॥ 9 నుండి11 | బృందావన్ లాడ్జి. |
| చిత్తూరు | 30 | ఉ॥ 9 నుండి11 | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్. |
| తిరుపతి | 30 | సా॥ 3 నుండి 5 | డాక్టర్ ఆర్. గోపీనాథ్, 333, కర్నాలవీధి. |

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచీ :

హిందీ వీధి, గాంధీనగర్ పోస్టు, విజయవాడ-3.

ఓరుగంటివారి వీధి, విజయనగరం.

## సత్యాసత్యాలవ ధ్య

ఓ కంపెనీలో క్లర్కుగా ఉన్నట్టు అబద్ధం చెప్పాను . నిజం తెలిస్తే

గిరి ఆశ్చర్యంగా నవ్వాడు

'రవణా ! నువ్వు చిన్న పిల్లవాడివి కావు మన వ్యక్తిత్వాలమీద ప్రయోగాలు తగవు ఓ పెద్ద భవనాన్ని అతికష్టంమీద నిర్మించి, చివరకు చేతులారా నిర్మూలించేకంటే, అసలు కట్టకపోవటం మంచిది మీ అమ్మ మనసులో లేనిపోని ఆశలు, కోరికలు సృష్టించి, నమ్మించి, ఆఖరుకు గుప్పిట తెరచి 'ఏమీలేదు గాలి తప్పించి' అని పరిహాసంగా నవ్వటం ఎంత ప్రమాదకరమో ఆలోచించు. ఒకనాడు నిజం తప్పక బయటపడుతుంది

రవణ ఆలోచిస్తూ కూర్చున్నాడు

అతనికి గిరంటే గౌరవం, అభి నం ఉన్నాయి.

హోటల్లో పని కుదిర్చింది కూ అతనే !

గడియారం ఎనిమిది కొట్టింది

'అంటే ఇప్పుడు నన్నేం చేయమంటారు ?

'మించిపోయిందేమీ లేదు విజ్ఞానార్జనకు వయసంటూ లేదు ముసిలితనంలో కూడా మనసు చురుగ్గా పనిచేస్తుంది నా దగ్గరకు వస్తే తెలియనివన్నీ చెప్తాను ఎనిమిది దాకా చదివావు ఇంగ్లీషు బాగా ఇంప్రూవ్‌చేస్తే మెట్రిక్‌కి వెళ్ళవచ్చు ఆపైన నిజంగానే క్లర్కుగా చేరొచ్చు అధైర్యపడకు—'

రవణ నమస్కరించి బయట కొచ్చాడు

గిరి సలహాను పదేపదే మననం చేసుకుంటూ 'ఇది సాధ్యమా ?' అనుకున్నాడు అత నిల్లు చేరుకునేసరికి ముగ్గురూ అరుగుమీద కూర్చున్నారు. అన్నయ్యను చూడగానే గోపి చెంగున కిందకు గెంతి చేయి పుచ్చుకున్నాడు

'అన్నయ్యా ! రామం ఏడుస్తున్నాడు—నీకోసం మేమంతా ఎదురు చూస్తున్నాం' అన్నాడు.

రవణ రామం ప్రక్కకు చేరి 'ఏమైందిరా ?' అనడిగాడు

అనునయంతో దుఃఖం ఎక్కువై అతను మరింత గట్టిగా ఏడ్చాడు

'నేను చెప్తాను అన్నయ్యా ! చలమయ్యగారున్నారు చూశావూ ! ఆ రెండంతస్థుల మేడ మీద—ఆయన కొడుకు, రామం ఆడుకొంటూ మాటా మాటా అనుకున్నారు వాడు కోపంతో వాణ్ణి చావగొట్టాడు ఆ అబ్బాయి ముఖం గీరుకుపోయి రక్తం వచ్చిందన్నయ్యా ! చలమయ్యగారు వూళ్ళో లేరు వాళ్ళ అన్న ఇంకా ఇంటికి రాలేదు '

గోపి అభినయిస్తూ, భయంతో వివరించాడు పరిహాసం, విరసన, ఆశ్చర్యం, కోపం అన్నీ అందులో ఉన్నాయి

రవణకు భయం వేసింది చలమయ్య, అతని సంతానం—అందరూ సంస్కార రహితులు అతనితో ఏదో ఒక విషయంలో పేచీ పడింది ఒక్క తన కుటుంబమే ! అతని వాగ్ధాటికి అందరూ గడగడలాడారి

అమ్మ కూడా బయటికి వచ్చింది

'ఇంతకూ రగడ ఎక్కడ వచ్చిందిరా రామం ?' అవడిగాడు రవణ

'మరేమో అన్నయ్యా—వాడు నీ గురించి ఏదేదో

అన్నాయట. నువ్వు తీసుకొచ్చిన పిల్ల అడుక్కునే వాళ్ళ కట్టుకుపోయేదట నువ్వేమో ఆఫీసులో పని చేస్తున్నావని అబద్ధ మాడుతున్నావట హోటల్లో పెసరట్లు అమ్ముతుండగా వాడి అన్న చూశాడట కోపం వచ్చి కొట్టాను'

రవణ నిర్ఘాంతపోయాడు

'ఏదో ఒకనాడు నిజం బయట పడుతుంది' అన్నాడు లీలగా కనిపించి గిరి

'అప్పుడు దాగదు' అనుకున్నాడు రవణ తామాన్ని దండించి ఏం లాభం ? అతని చిన్ని గుండెలో చిరస్థాయిగా విశ్వాసాన్ని కలిగించటం తన తప్పు చలమయ్య కొడుకు తను హోటల్లో పనిచేస్తుండగా చూసివుండవచ్చు ఇతరులకు పోని చేయకుండా బతికితే మాత్రం చాలదు తను చేస్తున్న ప్రతి పని రుజావు చేయాలి ఏమాత్రం అనుమానం కలుగకూడదు సంఘంలో కొందరు (ధర్మస్థాపనకు పూనుకున్నవారు) చీకటి రాత్రుళ్లలో ముసుగులు వేసుకుని, చడీ చప్పుడు లేకుండా రవణలాంటివార్ని వెంబడించి, రహస్యాలు కనుక్కుని నిజానిజాలు ప్రచారం చేస్తారు 'మన కెందు'కని ఊరుకోరు

'ఏమిటన్నయ్యా ఆలోచిస్తున్నావ్ ? అతని మాటలు నిజమని మేం నమ్మటంలేదు' అన్నాడు గోపి

రవణ బలవంతంగా నవ్వాడు

అనుకున్నట్టు అయిదు నిమిషాల్లో చలమయ్య పెద్దకొడుకు, తన తమ్ముణ్ణి ఈడ్చుకుంటూ రానే వచ్చాడు

'ఏమయ్యా ! నీ తమ్ముడికి పళ్ళు కొవ్వెక్కిందా ? .. వదలగొట్టమంటావా ఏం ? హోటల్లో పనిచేసేవాడి తమ్ముడికి ఇంత తలతిక్క పనికిరాదు ఎలా రెక్కేశాడో చూడు! పళ్ళ దగ్గరుంచుకోమను' అరిచాడు

రవణ చటుక్కున అతని చేతులు రెండూ పట్టుకున్నాడు

'శివం ! నాకోసం అతణ్ణి క్షమించు మంచీ చెడూ తెలియని పసివాడు మనం ఒకరినొకరు సాధించుకోటం మంచిదికాదు' అన్నాడు

శివం నాలో నాలుగు 'వార్నింగులు' విసిరి వచ్చినట్టే తుఫానులా పోయాడు

రవణ అక్కడ నిలబడలేకపోయాడు చరచర మేడ చేరుకున్నాడు దుఃఖం పొంగి పొరలింది తల గోడకేసి బాదుకొన్నాడు

'భగవాన్ ! నాలో ఎందు కిలాంటి ఆలోచనలు, ఆవేశాలు పుట్టిస్తున్నావ్ ? నా జీవితాన్ని ఎందు కిలా నరకంలో విసిరేస్తున్నావ్ ?' అనడిగాడు కనపడని దేవుణ్ణి

అమ్మ ముఖంలో మార్పులు అతను సరిగ్గా గమనించలేదు శివానికి తను క్షమాపణ చెప్పుకున్నప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు ఇంతకూ రామం తెలిసి చేసిన తప్పేమిటి ? నమ్మిన నిజాన్ని సమ వయస్కుడు పరిహసిస్తే 'కాదు' అన్నాడు దాన్ని తాను సహించలేక ఎదురు తిరిగాడు తను నిజంగా ఉద్యోగస్థుడైతే తల వంచుకుని నిలబడవలసిన అవసరంలేదు కాని ఆ ఔన్నత్యం తనకు లేదు లేని గౌరవాన్ని అంటించుకుని, గాలికి పూడకుండా, వేడికి కరక్కుండా కాపలా కాయవలసి వస్తోంది.

అమ్మ మౌనం అతన్ని మరింత బాధించింది

క్రింద సంభాషణ స్పష్టంగా వినపడింది.

'అది కాదురా గోపీ ! ఆ శివం ముందు అన్నయ్య ఎందు కలా భయపడుతున్నాడు ? అతనేమో ఊరమ్మటపడి తిరుగుతున్నాడు. చదువు సంధ్యలు లేవు అలాంటప్పుడు మన అన్నయ్య అతనికంటే గొప్పవాడుకదా ! మరెందు కూరుకున్నాడు ? పట్టుకుని చావగొట్టాలి కాని' అంటున్నాడు రామం ఇంకా ఏడుస్తున్నట్టున్నాడు. ఎక్కిళ్ళ చప్పుడు

ఎవరో ఒక్కొక్క మెట్టే ఎక్కి వస్తున్నారు

రవణ చటుక్కున కళ్లు తుడుచుకుని నవ్వటానికి సిద్ధమయ్యాడు

'అన్నయ్యా ! అన్నం తిందాం రా !' అంది సీత ఆ వెనుక గోపి, రామం కూడా వచ్చారు.

'అరెరె ! ... అన్నయ్య ఏడుస్తున్నాడు' అంది సీత

---

ఒకాయన :- ఏమండోయ్, ఇంట్లో ఏమిటండీ ఆ చప్పుడు - బిందెలూ చెంబులూ తెగ జోరుగా మోగుతున్నాయి.

రెండో ఆయన : ఉష్ అగవయ్యా మా ఆవిడ పుట్టింటి నుంచి వచ్చింది.

వి. రామకుటుంబరావు, (తెనాలి)

---

ముగ్గురూ అతని చుట్టూ చేరి కన్నీరు తుడిచారు రవణ దుఃఖాన్ని మరిచాడు

ఆవేశంలో ఆ ముగ్గుర్నీ ఒక్కసారి కావలించుకున్నాడు.

భోజనం దగ్గర కూడా అమ్మ మౌనంగానే ఉంది

'శివానికి పోయేకాలం అందుకే అలా వాగిస్తున్నాడు నా కొడుకును దుయ్యబట్టినందుకు ఫలితం అనుభవించకపోడు' అని మాత్రం అంది

రవణ పెట్టె సర్దుకోసాగాడు

'వెళ్లిపోతున్నావా అన్నయ్యా !' అంది సీత దిగులుగా

'అవునమ్మా ! సెలవు ఒక్కరోజే మాత్రమే! పొద్దున్న పనిలోకి పోవాలి' అంటూ చిన్నారి బుగ్గలు ముద్దుపెట్టుకున్నాడు

'నేను నీ పెట్టె సవిరిస్తానుండు' అంటూ గోపి ముందుకు వచ్చాడు అందులో సర్దటానికేమున్నాయి ? ఓ పంచె,రెండు తువ్వాళ్లు, బనీను, వాసననూనెసీసా, అద్దం, దువ్వెన అంతే

'అన్నయ్యా ! నువ్వు రంగు రంగుల పంట్లాంలు మాకు చూపించవూ !' అది రామం ప్రశ్న ఎందరో ఎన్నో పేర్లు చిత్రంగా చెప్పుకోగా విన్నాడతను.

అక్లెన్, గబర్డీన్, టెరిన్ .... అవన్నీ అన్నయ్య దగ్గరుండితీరాల్సిందే !

'ఒక్కరోజు కోసం అన్నీ ఎందుకు మోసుకు రావటం ? అందుకని అక్కడే ఉంచేశా' అన్నాడు— నిజాని కతని కున్నవి రెండే జతలు.

ఆ రాత్రి రవణ ఎన్నో కథలు చెప్పాడు.

అందులో డాక్టరు కథ కూడా వచ్చింది.

'గోపి గొప్ప డాక్టరవుతాడట !' అంది సీత.

'నేను ప్లీడరవుతాను' అని సంబరపడ్డాడు రామం

'ఎలా ? మిమ్మల్నందర్నీ ఎవరు చదివిస్తారు ? బోలెడు డబ్బు కావాలిట' అది సీత సందేహం

'అన్నయ్యే చదివిస్తాడు' అంది సగం నిద్రలో ఉన్న అమ్మ

ఓ పెద్ద భవనం రంగురంగుల అద్దాల తలుపులు హాల్లో ఓ ముసలావిడ కూర్చుని హరికథ వింటోంది. మెర్క్యురీలైటు దివ్యంగా వెలుగుతోంది నౌకరు హడావుడిగా అటూ యిటూ తిరుగుతున్నాడు ఆమెకు కొంత దూరంలో సోఫాలో కూర్చుని ఓ నడి వయస్కుడు ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. మెడికల్ చెస్ట్‌తో ఓ యువకుడు ఆమె ముందు కూర్చుని ఏవేవో చెబుతున్నాడు మరో అయిదు నిముషాలకు నల్లకోటుతో మరో యువకుడు. కాలేజీనుండి ఇంటి కాలస్యంగా వస్తున్న యువతి.

మరుక్షణం వంటింట్లోంచి మంటలు, పొగలు, ఏదో పెద్దగా పేలిన చప్పుడు, అగ్నిజ్వాలలు, సూర్యగోళం కళ్లదగ్గిర కొచ్చిన భ్రమ

అంతే—ఆ వైభవం చెదిరిపోయింది.

హోటల్లో ఫలహారాలు అందిస్తున్న ముగ్గురు యువకులు

రవణ ఒక్క కేకతో మేలుకున్నాడు.

అంతా కల—మొదటిభాగం అబద్ధమని తెలుసు. రెండోభాగం నిజమా ? .... చీకటి క్రమంగా చెదురుతోంది

గబగబా మొహం కడుక్కుని స్నానంచేసి తమ్ముళ్లను, చెల్లాయిని నిద్ర లేపాడు అరగంటలో అందరూ బస్సుకు బయలుదేరారు.

'రవణా ! నామాటలు జ్ఞాపకం ఉంచుకో. వీలైనంత త్వరలో ఇల్లు చూడాలి. నా కిక్కడేం బాగాలేదు. అంతా వచ్చేస్తాం' అంది అమ్మ రవణ సరేనని తలూపాడు

బస్సులో కిటికీ వారగా కూర్చున్నాడు పిల్లలు ముగ్గురు వరుసగా నిలబడ్డారు కళ్లల్లో కరడు కట్టుకుపోయిన అమాయకత్వం, అనురాగం, ఆప్యాయత, అన్నయ్యంటే అభిమానం అతని కళ్లు చెమర్చాయి

బస్సు కదిలిపోతుంటే ముగ్గురూ వీడ్కోలిచ్చారు

* * *

మర్నాటినుండి అంతా మామూలే ! కొత్త అనుభూతులు, ఆనందాలు లేవు ముతక చొక్కా తొడుక్కుని, చెవిలో పెన్సిలు దోపుకుని 'ఆ . ఏంకావాలిసార్ !' అంటూ అడగటం—కళ్ల కెదురుగా కనుపిస్తున్నా తినుబండారాల పట్టిక వప్పచెప్పటం. అందులో 'వేడి' గా ఉన్నది, 'చల్లబడ్డవి'

## కలం స్నేహితులు

ఉత్తమ వినోద విజ్ఞాన కాలక్షేపంకోసం, అనుభవజ్ఞుల సలహాలుపొందుచుండుటకు, జీవితస్నిని స్పృహచేయు ఒంటరితనము పారద్రోలుటకు, విభిన్న మనస్తత్వములు తెలుసకొనుటకు ఈసంఘసభ్యులుకండి భారతదేశంలోని వివిధ ప్రాంతములలో అజ్ఞాతంగా, ఆంధ్రులకు సుదూరంగా నివసించుచు, గొప్ప ఆదర్శాలు, సంఘీభావము కలిగిన తెలుగువారు స్త్రీపురుషులనేకులు ఈసంఘసభ్యులుగానున్నాగు వారికి మీ స్నేహ సంపదను దానం చేయండి. స్త్రీలకు అర్ధసం॥చందా రూ 2, పురుషులకు రూ 3. వివరములు, ప్రవేశపత్రంకోసం 15న.పై. స్టాంపులు పంపండి కార్యదర్శి, అభ్యుదయ కలంస్నేహితులసంఘం, 7 స్నేగ వీధి, విశాఖపట్నం






యువ సచిత్ర మాస పత్రిక

నవంబరు సంచిక
దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది:
వెల: రూ. 1

యువ కార్యాలయం - హైద్రాబాద్ 1


# సత్యాసత్యాలమధ్య

విడమర్చి చెప్పాలి ధరల పరిశీలన—మధ్య మధ్య యజమాని కేకలు అలా రోజు గడిచిపోయింది. ఆలోచించేందుకు తీరికలేదు ఎనిమిది గంటలకు ఉడికీ ఉడకని నాలుగు మెతుకులు కొరికి గిరి ఇంటికి వెళ్ళాడు

గిరి ఆదరంతో మాట్లాడాడు. దిగజారిపోతున్న ఆశాభావాన్ని లేవనెత్తి ఉత్సాహం పోశాడు. రెండు మూడు ఇంగ్లీషు పుస్తకాలు చదివించాడు. ఆనాడు పది గంటలకు గదికి తిరిగి వస్తుంటే మనసు తేలికైనట్టనిపించింది

రోజులు అలాగే గడుస్తున్నాయి

అజ్ఞాతంలో కూరుకుపోయిన తన విజ్ఞానాన్ని తవ్వి తీయటానికి యత్నిస్తున్నాడు గిరి శాయశక్తులా సాయం చేశాడు శివం తన్ను గురించి తన ఉద్యోగం గురించి ప్రచారం చేస్తున్నట్టు, అమ్మ ఏడుస్తున్నట్టు గోపి రాశాడు అపూర్వ వదలి పట్నంలో కొడుకుతో ఉండాలన్నది ఆమె కోరిక

ఓనాడు మధ్యాహ్నం అతను తన గదికి తిరిగి వస్తుంటే నటరాజన్ గబగబ పరుగెత్తు కొస్తున్నాడు

'రవణ ! మీ అమ్మ, తమ్ముళ్ళు, చెల్లాయి వచ్చారు. గంటన్నరైంది నీకోసం ఎదురు చూస్తున్నా అలస్యమైందే ?' అన్నాడు

పిడుగుపడ్డట్టయింది అమ్మ ఇంతగా సాహసిస్తుందని అతననుకోలేదు

'ఆలోచిస్తున్నావేం ? .... పద ! వాళ్ళింకా భోంచేయలేదు '

రవణ అతనికేసి దీనంగా చూశాడు అతను చెప్పగా రాజన్ అంతా విన్నాడు

'ఎంతపని చేశావయ్యా ? ఆమెను నమ్మించటం చాలా కష్టం అందుకేగామోలు, ఆమె నువ్వా గదిలో ఉన్నావంటే నమ్మలేకపోయింది ఆ పిల్లలు కూడా 'అన్నయ్య ఆఫీసునుండి వస్తా' డని అన్నం తినకుండా కూర్చున్నారు ఇందులో ఏదో రహస్యం ఉందని నేను వూరుకున్నా'

'రాజన్ ! నువ్వు నాకొక్క సాయం చేయాలి. నీ రుణం ఎలాగైనా తీర్చుకుంటాను చీకటనేది నాకు కొత్తకాదు కాని, ఏ ఆశయంతో ఇన్నాళ్ళూ నిజాన్ని దాచిఉంచానో, అది నెరవేరలేదు అమ్మనెలాగైనా నమ్మించితీరాలి ఎన్నో అబద్ధాలాడాను. మరికొన్ని ఆడితే తప్పేముంది ? నేను ప్రస్తుతం వూళ్ళో లేనని, ఆఫీసు డ్యూటీమీద పొరుగూరు వెళ్ళానని ఆమెకు చెప్పు ఆమె కక్కడన్ని సదుపాయాలు జరిగేట్టు చూడు కావలసినంత డబ్బు నేను ఎలాగో ఒకలాగ ఇచ్చుకుంటాను'

చేతులు రెండూ పట్టుకుని అర్థించాడు

ఆనాడు శివాన్ని కూడా అలాగే బతిమాలాడు

రాజన్ నరేసని రెండడగులు ముందుకువే ఆగి 'అలా ఆమెను ఎన్నాళ్ళు నమ్మించమంటావ్ నీకోసం నెల్లాళ్ళు తిష్టవేస్తే ఏంచేయను ?' అనడిగాడు

'మరో ఉపాయం ఏదైనా తట్టకపోదు.'


## చేనేత వస్త్రాలలో సందర్భానికి తగిన ఉడుపులు

చీరెలు, చోళీలకు
ఫ్రాక్‌లకు, బుష్ షర్టులకు
స్లాక్‌లకు రకరకాల తానులు




పెద్దదారలలోగాని లేదా సన్నదారలలోగాని లేదా రంగురంగులలో పారంపర్యంగా వస్తున్న వస్త్రాలలోగాని చేనేత వస్త్రాలకు సాటిరాగలట్టివి లేనేలేవు పగలస్తమానం ధరించడానికిగాని లేదా సాయంత్రంపూట విలాసార్థం వెళ్ళేటప్పుడు ధరించడానికిగాని చేనేత వస్త్రాలను ధరించడమే ఇప్పుడు ఫ్యాషన్ అవి ఎక్కువ మన్నికకలవి మాత్రమేగాక ఖరీదు తక్కువకూడా! ఒకసారి దయచేసి దేశంలోని అనేక ప్రాంతాలకు చెందిన రకరకాల చేనేత వస్త్రాలను చూడండి

### హాండ్‌లూమ్ హౌస్
9, రతన్‌బజార్, మద్రాసు-3

హెడ్ ఆఫీసు ఆల్ ఇండియా హాండ్‌లూమ్ ఫ్యాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, జన్మభూమి ఛేంబర్స్, బొంబాయి-1

రాజన్ కదలిపోయాడు. తనకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న గోపి, రామం, సీతలను తల్చుకునేసరికి అతనికి ఆవేదన ఆగిందికాదు కాని నలుగురూ నడిచే రోడ్డుమీద ఎలా ఏడవటం ? కన్నీరు చూసి వచ్చే పోయేవారంతా గుమిగూడి 'ఏమైంద' నడుగుతారు తన కథ విని పాపం ! అమాయకుడు !' అని పెదవి చప్పరించి వెళ్ళిపోతారు అలా వేయిమంది ఒక్కసారి పెదవులు చప్పరిస్తే, ఆ మహాధ్వని వినలేక భయంతో దుఃఖం తనంతట తనే అణగారిపోతుంది కనక నిర్జన ప్రదేశం చేరుకుని ఏడవాలి .... పాపం ! ఆ ముగ్గురూ, అన్నయ్యతో పట్నమంతా తిరగొచ్చని సంబరపడుతూంటారు నిజం చెప్పివుంటే ఇలా మొహం చాటు చేసుకుని తిరగ నక్కర్లేదు.

ఈ ముళ్ల పొదల మధ్య అతని కర్తవ్యంకాని ప్రశ్న ఒక్కటే !

'ఈ నాటకం ఎంతకాలం నడుస్తుంది ? దానికి ముగింపెప్పుడు ?'

అలా రెండు రోజులు గడిచాయి

హోటల్లోనే అతని మకాం. బయటికి వెళ్లేటప్పుడు కూడా అతి జాగ్రత్తగా ఉండేవాడు. మంచి బట్టలు వేసుకుని బయటకు వచ్చేవాడు. అనుకోకుండా అమ్మ ఎదురుపడితే తను 'ఉద్యోగస్తుడ' ని ఆమె అనుకోవాలి

రాజన్ అలన్ని కలుసుకుని అంతా చెబుతూనే ఉన్నాడు

'అమ్మ నా మాటలు నమ్మిందా ?' అనడిగాడు రవణ

'నమ్మినట్టే కనిపించారు . . రెండు రోజుల్లో వెళ్లిపోతా నన్నారు నీ జీవితం గురించి ఆమె వూహలు వింటుంటే నా కాశ్చర్యంగా ఉంది నువ్వు త్వరలో యిల్లు చూస్తావన్న సంబరం వో వంక—నువ్వు కనబడలేదనే బెంగ మరోవంక

నీ తమ్ముళ్లు, చెల్లెలు నిన్ను తెగ పొగిడేస్తున్నారు ఆ కోణంలోంచి చూస్తే నువ్వు అదృష్టవంతుడివి '

రవణ వింటూ వూరుకున్నాడు

మూడోనాడు సాయంత్రం అతను యధాప్రకారంగా గిరి యింటికి వెడుతున్నాడు

'అన్నయ్యా ! అన్నయ్యా !' అన్న పిలుపు విని చటుక్కున ఆగి వెనక్కి తిరిగి చూశాడు ఇరవై గజాల దూరంలో పరుగెత్తుకువస్తున్న రామం కనిపించాడు అతను భయపడినట్టే అందరూ తటస్థపడ్డారు గోపి, సీత, అమ్మ, రాజన్ అందరూ గుండె దిటవు చేసుకుని చిరునవ్వు నవ్వాడు

చిన్నిరామం పది గజాల దూరంలో ఉన్నాడంతే!

అది రెండు రోడ్లు కూడలి రెండడుగుల్లో రామం అన్నయ్యను కలుసుకుంటాడు కాని—

ఒక్క అంగలో సందులోంచి లారీ వచ్చి మీద పడింది

'అయ్యో ! రామం !'—ఎన్నో కంఠస్వరాలు ఒక్కసారిగా ఈమాటన్నాయి

ఆ చిన్న గుండెలో అన్నయ్యమీద ఉండే ప్రేమ వెఱ్ఱటి రక్తంగా బయటపడి కాళ్లను చేరుకుంది. పూర్తిగా పెద్ద చక్రాలకింద రామం, చుట్టూ జనం, అమ్మ గుండెలు బాదుకుంది

రాజన్ ఏం చేయటానికీ తోచక నిలబడ్డాడు. రవణ ఏడవలేదు. అంతులేని దుఃఖం అగ్నిజ్వాలలా పైకిలేచి కన్నీటిని మింగివేసింది. మిగిలిన రామం కేసి చూశాడు. అతను కొనిచ్చిన ప్లాస్టిక్ బెల్టు మాత్రం చెక్కు చెదరకుండా ఉంది.

'అమ్మా ! రామం చచ్చిపోయాడావ్వా ?' అనడగ్గలిగింది ఒక్క గోపి మాత్రమే

ఆసుపత్రిలో సర్జన్లు, డాక్టర్లు ఆ మృత కళేబరంతో ఏం గారడీలు చేయగలరు ?

* * *

రామం పోయి నెల రోజులు దాటాయి.

ముగ్గురితో వచ్చిన అమ్మ ఇద్దరితో తిరిగిపోయింది.

గోపి ఉత్తరాలు రాస్తూనే ఉన్నాడు

'సీత బాగా చదువుకుంటోంది అమ్మ అన్నమానం ఏడుస్తోంది. శివం తమ్ముడు రామానికి మా బాగా అయిందని సీతతో అన్నాడుట 'నువ్వు వచ్చాక వాణ్ణి చితక తన్నాలి. ఈ వూరు మాకు బాగాలేదు నువ్వు త్వరగా ఇల్లుచూడు అన్నయ్యా!'

అతను అమ్మనూరడిస్తూ ఉత్తరాలురాస్తాడు

---

ఒకరు తన(కొడుకుతో): కష్టసుఖాలలో మనమంతా పాలు పంచుకోవాలి గాని విసుగు చెందరాదురా.

కొడుకు: నాన్నా ఎన్ని పాలుకొని ఎంతమంది పంచుకోవాలి.

యం. శాంతి, (అరసవల్లి)

---

మనసులో ధైర్యాన్ని నెలకొల్పి, గిరి దగ్గరకు వెళ్లి చదువుకుంటూనే ఉన్నాడు

'రవణా ! నేను తప్పుపడుతున్నా ననుకోకు. మీ రామం పోవటానికి కారణం నువ్వే ! ఎందుకంటావా ... '

'నాకు తెలుసు—మీరు చెప్పనక్కరలేదు దయవుంచి చచ్చిన పామును కర్రతో కొట్టకండి' అని గట్టిగా ఏడ్చేశాడు

'రవణా ! ఏడ్చి లాభంలేదు నిష్కారణంగా తమ్ముడు పోయాడు ఇప్పటికైనా మేలుకో మీ అమ్మతో నిజం చెప్పేయ్. అబద్ధం చెప్పటం సులువు కాని, దాని పర్యవసానాలు ప్రమాదకరమైనవి నీ విషయంలో ఒక నిండు ప్రాణం పోయింది లోకంలో అందరూ గొప్పవారు కాలేరు ధనవంతులు కాలేరు ఉన్నదానితో సుఖంగా ఉండటమే మేలు ఒక్కసారి ఆలోచించి చూడు నువ్వు ఉద్యోగస్థుడవని అబద్ధం చెప్పి నమ్మించినా, ఆర్థికంగా ఎలాంటి అభివృద్ధి లేదు ముప్పై రూపాయల కెక్కువ పంపలేవు అలాంటప్పుడు నిజాన్ని ఒప్పేసుకుని మనోబాధలు లేకుండా బతకటం ఉత్తమం. మీ అమ్మను, ఈ వూరు వచ్చేయమను. మా యింట్లో వో గదిస్తాను .... రెండు మూడేళ్లలో నీక్కూడా ఏదైనా ఉద్యోగం దొరక్కపోదు ఈ వివేకం ముందే కలిగితే బాగుండేది ' అని గిరి చెప్పుకుపోయాడు.

రవణ నమస్కరించి వచ్చేశాడు.

గిరికి ఎలాంటి సమాధానమూ చెప్పలేదు.

అతను ఆలోచిస్తూ నడిచాడు

ఈ నటనవల్ల అన్నీ బాధలే—రైలు స్టేషనులో కూలీ 'దొరవారు' అన్నాడు రామం కూలి మనిషి పెట్టె తీసుకు వెళ్లితీరాలన్నాడు శివం శివమెత్తినట్టు ఎగిరిపడితే చేతులు (కాళ్లు ?) పట్టుకుని ప్రాధేయపడవలసి వచ్చింది గోపి డాక్టరవుతాడు. రామం ప్లీడ రవాల్సింది అడుగడుక్కీ గండాలు.

యజమాని ముందు నిలబడి 'అయ్యా ! వాకొక్కరోజు సెలవు కావాలి' అన్నాడు

ముఖం చిన్నదిచేసి, కళ్లు చిట్లించి ఏదో గొణుక్కునే యజమాని 'సరే ! .. కాని ఎందుకు ?' అనడిగాడు

'మా అమ్మను, తమ్ముళ్ళే, చెల్లెల్ని తీసుకురావాలి' అన్నాడు పైకి

'అంతేకాదు అమ్మతో అంతా చెప్పేసి క్షమాపణ వేడుకుంటాను గుండెలో బరువు దిగిపోయి తేలికౌతాను ' అనుకున్నాడు లోపల

పెట్టె తీసుకుని పూరీ ప్యాసింజరులో బయలుదేరాడు ఆడంబరంలేని రూపం—

ఎదురుగా వస్తున్న మెయిలులో అతనికో ఉత్తరం వస్తోంది

'అమ్మ దీవించి రాసేది. ఇప్పటికైనా నీకు బుద్ధి వచ్చిందనుకుంటాను ఎన్నోవిధాల నీకు నీవై తప్పు తెలుసుకోవాలని ప్రయత్నించాను. విఫలమైంది చివరకు నీ గదికి వచ్చి కూర్చున్నా. దురదృష్టం కొలది ఫలితం విపరీతమైంది . రవణా ! నువ్వు హోటల్లో పనిచేస్తున్నావని నాకేనాడో తెలుసు ఇన్నాళ్లూ జరిగిన సంఘటనలు ఒక్కొక్కటీ జ్ఞప్తికి తెచ్చుకుంటే నా ప్రవర్తన కర్థమవుతుంది శివం నీ గురించి ఏమేమో అన్నప్పుడు నేను పల్లెత్తుమాట అనలేదు జ్ఞాపకం వుందా ? . ఎందుకంటే అతను నీకు బుద్ధి చెబుతున్నాడు గనుక కాని నువ్వు గ్రహించుకోలేదు అందుకే ఇక దాచివుంచితే ఎలాంటి వైపరీత్యాలు జరుగుతాయోనని రాసేస్తున్నా

నువ్వు వట్టి అమాయకుడివి హోటల్లో సర్వరుగా ఉంటే తప్పేముంది ? ఏ తల్లీ, తన కొడుకు ధనవంతుడు కాలేదని అసహ్యించుకోదు. తన కొడుకు హృదయం మంచిదిగా ఉండాలనే ఆమె కోరుకుంటుంది ఆమెక్కావలసింది స్వచ్ఛమైన గుక్కెడు నీరు కాని, మలినమైన తేనె పాకం కాదు కనక అనవసరంగా బాధపడకు మా కోసం ఇల్లు చూడ నక్కర్లేదు నాన్న ఈ ఇల్లు ఉంచిపోయారు నువ్వు చదువుకుంటున్నావని విన్నాను అభివృద్ధిలోనికి రా మా గురించి బెంగ పెట్టుకోకు నీకున్న గుండెధైర్యం నాకూ ఉంది.

అవీ ఉత్తరంలో సంగతులు

బయలుదేరేముందు ఈ ఉత్తరం అందివుంటే రవణ బయలుదేరక పోయేవాడేమో ! ★